RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి 7382966665 7382566600

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 131 ఆదివారం, మార్చి 09 2025, పేజీలు - 4 వెల : 2/- https://epaper.manaprajaprathinidhi.com PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

# ఉమెన్స్ డే స్పెషల్

## మహిళల చేతికి మోడీ సోషల్ మీడియా ఖాతాలు

**ఢిల్లీ :**అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ ఒక ప్రత్యేక నిర్ణయం తీసుకున్నారు. నారీ శక్తికి గౌరవం తెలియజేస్తూ, ఈ సందర్భంగా తన సోషల్ మీడియా ఖాతాలను మహిళలే నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా మోదీ ఒక వీడియోను పోస్టు చేసి, మహిళలకు ఉమెన్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. వివిధ రంగాల్లో విశేష ప్రతిభ కనబరచిన మహిళలు ఈరోజు ప్రధాని మోదీ సోషల్ మీడియా అకౌంట్లను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మోదీ తెలియజేశారు. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల ద్వారా మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు.



ఈ సందర్భంగా న్యూక్లియర్ సైంటిస్ట్ ఎలినా మిశ్రా, స్పేస్ సైంటిస్ట్ శిల్పి సోని, చెస్ గ్రాండ్ మాస్టర్ వైశాలి, స్వయంసంపత్తిగా ఎదిగిన అనిత అనే మహిళలు ప్రధాని మోదీ సోషల్ మీడియా ఖాతాలను నిర్వహిస్తున్నారు. ఈరోజంతా వీరే పోస్టులు చేస్తారు. ఇదే విధంగా 2020 మార్చి 8న కూడా మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ తన సోషల్ మీడియా ఖాతాలను మహిళలకు అందించిన విషయం తెలిసిందే. ఆ ఏడాది ఏడు మంది మహిళా అచీవర్స్ ఈ ఖాతాలను నిర్వహించారు. మహిళల్లో ప్రేరణ కలిగించేందుకు, వారి విజయాలను ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టామని మోదీ తెలిపారు.

## చంద్రగ్రహణం తొలగిపోయింది..
### మహిళలకు సీఎం రేవంత్ వరాలు



**హైదరాబాద్ :**మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు తమ ప్రభుత్వం అండగా ఉం టుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సభలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తెలం గాణలో చంద్ర గ్రహణం తొలగిపో యిందని గత బీఆర్ఎస్ పాలనను‌ద్దేశించి వ్యాఖ్యానించారు. ఏ మార్పు కావాలని ఆడబిడ్డలు ఆశీర్వదించారో ఆ మార్పు ఇప్పుడు పరేడ్ గ్రౌండ్‌లో కనిపిస్తోందన్నారు సీఎం రేవంత్. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే రాష్ట్రం 1 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అవుతుందని కేబినెట్ సమావేశంలో నిర్ణయించామన్నారు. ఆడబిడ్డలు తలచుకుంటే వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ సాధన పెద్ద కష్టమేమీ కాదని రేవంత్ వ్యాఖ్యానించారు. 65 లక్షల మంది మహిళలు స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారని సీఎం రేవంత్ తెలిపారు. పాఠశాలల నిర్వహణ, బడి పిల్లలకు కోటి 30 లక్షల జతల యూనిఫాం కుట్టించే పని మహిళలకే అప్పగించామన్నారు. జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు కేటాయించామని తెలిపారు. సోలార్ విద్యుత్ ఉత్పత్తి మహిళా సంఘాలకు ఇచ్చామన్నారు. అంతేగాక, ఆర్టీసీలో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులకు యజమానులుగా మహిళలు అవుతున్నారని సీఎం రేవంత్ చెప్పారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం సీతక్క, కొండా సురేఖ పనిచేస్తున్నారని చెప్పారు. కేసీఆర్ కేబినెట్‌లో ఒక్క మహిళకు కూడా మంత్రి పదవి ఇవ్వలేదని.. ఇవాళ సీతక్క, సురేఖ మంత్రులు అయ్యారని తెలిపారు.

## అఖిలపక్షానికి బీఆర్ఎస్, బీజేపీ దూరం..
### భట్టి ఏమన్నారంటే?




**హైదరాబాద్ :**కేంద్రం నుంచి తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు రాబట్టడం కోసం అఖిలపక్ష సమావేశానికి కాంగ్రెస్ ప్రభుత్వం పిలుపునిచ్చిన విషయం తెలిసి ందే. అయితే, ఈ సమావేశానికి ప్రతిప క్షబీఆర్ఎస్ తోపాటు బీజేపీ ఎంపీలు దూ రంగా ఉన్నారు. దీంతో కాంగ్రెస్, ఎంఐఎం ఎంపీలతో ప్రజాభవన్‌లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రయోజనాల కోసం అందరం ఏకం కావాలని పిలుపునిచ్చారు. పార్లమెంటులో ఏయే అంశాలు లేవనెత్తాలనే విషయాలపై చర్చించి వివరంగా బుక్‌లెట్ తయారు చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్రానికి రావాల్సిన నిధుల విషయంలో పదేళ్లు బీఆర్ఎస్ నిర్లక్ష్యంగా వ్యవహరించిందని మండిపడ్డారు. "ఇదే సరైన సమయం – కేసీఆర్ అనూహ్య నిర్ణయం..!!"కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులపై తీవ్రంగా ప్రయత్నిస్తున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.

### తెలంగాణలో జాతీయ రహదారులపై
## కిషన్ రెడ్డి కీలక అప్డేట్ !

**-రూ.18,772 కోట్లతో రీజినల్ రింగు రోడ్డు ఉత్తర భాగం**

**-రూ.6,280 కోట్లతో 285 కి.మీ జాతీయ రహదారులు**

**హైదరాబాద్ :**కొత్త రహదారులకు త్వరలోనే ప్రారంభోత్సవంతెలంగాణ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 10 జాతీయ రహదారులను పూర్తి చేశామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వివరి ంచారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయ కత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. తెలంగాణ అభివృద్ధికి అన్ని విధాల కట్టుబడి ఉందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఈరోజు (శనివారం) హైదరాబాద్‌లోని బిజెపి రాష్ట్ర ప్రధాన



కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కిషన్ రెడ్డి, రూ.6,280 కోట్లతో 285 కి.మీ. కొత్త జాతీయ రహదారులను నిర్మించామని స్పష్టం చేశారు. ఇప్పటికే పూర్తయిన రోడ్లను త్వరలో ప్రారంభిస్తామని కిషన్ రెడ్డి ప్రకటించారు. ప్రారంభోత్సవానికి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల మంత్రి నితిన్ గడ్కరీ హాజరవుతారని ఆయన అన్నారు. ఆర్ఆర్ఆర్ కు అంచనా వ్యయాం సిద్ధంమ రోవైపు, రేవంత్ సర్కార్ ప్రతిష్టాత్మక చేపట్టిన రీజినల్ రింగ్ రోడ్ గురించి మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించానని కిషన్ రెడ్డి అన్నారు. ఆర్థిక విషయంలో ఇంకా త్రిసభ్య ఒప్పందం కుదరలేదని కిషన్ రెడ్డి తెలిపారు. ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగానికి రూ.18,772 కోట్లు ఖర్చవుతుందని అధికారులు అంచనా వేశారని దీనికి సంబంధించిన అంచనా వ్యయాన్ని ఇప్పటికే సిద్ధం చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్ నోట్ కూడా సిద్ధమవుతోందని కిషన్ రెడ్డి తెలిపారు. చివరి దశలో హైవేలు, ఫ్లైఓవర్లుఆరాంఘర్ నుండి శంషాబాద్ వరకు ఆరు లేన్ల హైవే ఇప్పటికే పూర్తయిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వెల్లడించారు.



## ఢిల్లీలో కూడా అబద్ధాలేనా ?
### రేవంత్ పై హరీష్ రావు ఫైర్

**ఢిల్లీ :**అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర అవుతున్నా ఇంకెన్నాళ్లు అప్పుల పేరు చెప్పి తప్పించుకు తిరుగుతారని మాజీ మంత్రి హరీష్ రావు సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఒక అబద్ధాన్ని వందసార్లు చెప్పినంత మాత్రానా అది నిజం కాదని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగిన ఇండియా టుడే కాన్క్లేవ్‌లో తెలంగాణ రాష్ట్ర అప్పులపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి తప్పుడు లెక్కలు వేశారని హరీష్ రావు విమర్శించారు. తెలంగాణ అప్పు రూ.7 లక్షల కోట్లు అని మీరు చేస్తున్న ప్రచారం పూర్తిగా తప్పు అనిరాష్ట్ర అప్పు రూ. 4.17 లక్షల కోట్లు మాత్రమే అని అసెంబ్లీలో సభ్యులకు, రాష్ట్ర ప్రజలకు ఆధారాలతో సహా వివరించానట్టు గుర్తు చేశారు.

### మగువల రక్షణే మకుటంగా..
## మోడీ పాలనలో మహిళా శకం!

**గుజరాత్ :**గత దశాబ్ద కాలంగా మహిళా భద్రతకు తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘా టించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరి ంచుకుని గుజరాత్‌లోని నవసారిలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రధాని ప్రసంగించారు. మహిళల నేతృత్వంలోనే దేశం ప్రగతి పథంలో దూసుకుపోతోందని సగర్వంగా ప్రకటించారు. ఆడపిల్ల ఆలస్యమైతే ఆరా.. మగపిల్లాడైతే మౌనమా?"ఇంటికి ఆడపిల్ల ఆలస్యంగా వస్తే తల్లిదండ్రులు ప్రశ్నిస్తారు. కానీ, అదే అబ్బాయి ఆలస్యంగా వస్తే ఎందుకు ప్రశ్నించరు? ఈ ధోరణి మారాలి. అబ్బాయిలనూ ప్రశ్నిం చాలి" అంటూ ప్రధాని మోడీ సమాజంలో పాతుకుపోయిన వివక్షాపూరిత ధోరణులపై ధ్వజమెత్తారు. గడిచిన పదేళ్లలో మహిళల భద్రతకు, మహిళలపై జరుగుతున్న నేరాలను



అరికట్టడానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిచ్చిందని, చట్టాలను, నిబంధనలను సవరించామని తెలిపారు. అత్యాచారం వంటి కిరాతక నేరాలకు పాల్పడేవారికి మరణశిక్ష విధించేలా చట్టాలను కఠినతరం చేశామని ప్రధాని స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు మరింత సాధికారత కల్పించాల్సిన ఆవశ్యకతను ప్రధాని మోదీ నొక్కి చెప్పారు. దేశ ఆత్మ గ్రామాల్లోనే ఉందని మహాత్మా గాంధీ చెప్పిన మాటలను గుర్తుచేస్తూ, మహిళలు మన గ్రామీణ ప్రాంతాలకు ఆత్మ వంటి వారని, వారిని విస్మరిస్తే దేశాభివృద్ధి అసాధ్యమని ఆయన పేర్కొన్నారు. త్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా చట్టం తీసుకువచ్చి లక్షలాది మంది ముస్లిం మహిళల జీవితాలను నాశనం కాకుండా కాపాడామని, ఇది మహిళా సాధికారతకు తమ ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనమని ప్రధాని తెలిపారు. మహిళా సారథ్యంలో విజయాల వెల్లువమహిళల నేతృత్వంలోని అనేక సంస్థలు విజయవంతంగా నడుస్తున్నాయని ప్రధాని మోదీ ప్రస్తావించారు.

### మహిళా ఉద్యోగులకు
## చంద్రబాబు కానుక..!

**ప్రకాశం జిల్లా :**ఏపీలో మహిళా ఉద్యోగులకు సీఎం చంద్రబాబు నాయుడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున గుడ్ న్యూస్ చెప్పారు. ఇప్పటికే కూటమి ప్రభుత్వం మహిళా ఉద్యోగులకు వర్క్ ఫ్రమ్ హెూమ్ ఆప్షన్ ఇస్తామని ప్రకటించింది. దీనికి కొనసాగింపుగా ఇవాళ ప్రకాశం జిల్లా మార్కా పురం టూర్ లో చంద్రబాబు మరో



ప్రకటన చేశారు. మహిళా దినోత్సవ కానుకగా మహిళలకు పలు వరాలు ప్రకటించారు. జనాభా సమతుల్యత గురించి సీఎం చంద్రబాబు కొంత కాలంగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నారు. రానున్న రోజుల్లో దేశం వృద్ధాప్య సమస్యను ఎదుర్కోకుండా ఉండాలంటే యువశక్తితో భారత్ ముందుకు వెళ్లాలంటే కుటుంబ నియంత్రణకు దూరంగా ఉండాలని చంద్రబాబు సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎక్కువ మంది పిల్లలను కనండి అని ఆయన అనేక సందర్భాల్లో ప్రజలకు పిలుపునిచ్చారు. పిల్లల్ని కనకపోవడం వల్ల, మితిమీరిన జనాభా నియంత్రణ వల్ల పాశ్చాత్య దేశాల్లో ఎదురుతున్న సమస్యలను ఆయన పదే పదే గుర్తు చేస్తున్నారు.

### అయితే అన్న.. లేకుంటే బాబు..
## ఇదేం రాజకీయం షర్మిలక్కా ..!




**అమరావతి:**కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలిగా ఉన్న షర్మిల.. నోటికొచ్చింది మాట్లాడేయడం.. చేతికి వచ్చింది రాసేయ డం అన్నట్టుగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు సొంత పార్టీ నుంచే వినిపిస్తు న్నాయి. అయితే.. అన్న.. లేకపోతే బాబు.. ఇదే రాజకీయం అంటూ ఎద్దేవా చేస్తున్నారు. నిన్న మొన్నటి వరకు అన్నపై విరుచుకుపడి.. సొంత పార్టీ ప్రయోజనాలను కూడా తుంగలోతొక్కారన్న విమర్శలు ఉన్నాయి. నిజానికి సొంతగా పార్టీని నడిపించేందుకు ఆమెకు పగ్గాలు ఇస్తే.. ఆ పని మానేసి వ్యక్తిగత అజెండాతో ముందుకు సాగుతు న్నారు. ఇప్పుడు కూటమి సర్కారుపై విమర్శలు చేస్తున్నారు. ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం తప్పుకాదు. కానీ, వాస్తవాలు.. విషయాలు తెలుసుకుని చేసే విమర్శలకు వాల్యూ ఉంటుంది. లేకపోతే.. రాజకీయాల్లో కలుపు మొక్కలుగా మిగిలిపోతారన్న వాదన ఉండనే ఉంది. రాష్ట్రంలో మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాలపై మంత్రి గుమ్మిడి సంధ్యారాణి చేసిన ప్రకటనపై వ్యంగ్యాస్త్రాలు విసురుతూ.. షర్మిల చేసిన ట్వీట్ విమర్శలకు దారి తీసింది. ప్రస్తుతం కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన కర్ణాటక, తెలంగాణల్లో ఆర్టీసీ బస్సు.. ప్రయాణాలు ఉచితంగానే అందిస్తున్నారు. అయితే.. అవి ఎంత సక్సెస్ అవుతున్నాయో..

## మీనాక్షమ్మా.. ఇటు చూడమ్మా

- కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు.. అనుభవరాహిత్యం
- ఏడాది గడిచినా వాస్తవ పరిస్థితిని గుర్తించని పలువురు ఎమ్మెల్యేలు
- కేడర్ విస్తరణ.. పార్టీ బలోపేతం చేయకుండా మాజీల మాదిరిగా వ్యవహారం
- పాత- కొత్త నాయకుల మధ్య కొనసాగుతున్న విభేదాలు.. స్థానికం ముంగిట ఆందోళన
- పట్టణాల్లో ఆర్భాటపు ప్రదర్శనలకు అధిక ప్రాధాన్యం
- జిల్లా అధ్యక్షుల ఎంపిక పెండింగ్.. మండల, బూత్‌స్థాయి విస్తరణ ఏదీ?



**మహబూబ్‌నగర్ :** కాంగ్రెస్ పార్టీని గాడిలో పెట్టి.. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో సాధించిన విజయపరంపరను స్థానిక సంస్థల్లోనూ కొనసాగించాలనే ఉద్దేశంతో ఆ పార్టీ కొత్తగా రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జిగా మీనాక్షి నటరాజన్‌ను నియమించింది. ఆమె రావడం రావడమే.. నిత్యం పార్టీ సమీక్షలు నిర్వహిస్తున్నారు. పలు జిల్లాల వారీగా కూడా పార్టీ పరిస్థితిని తెలుసుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. ఇప్పటివరకు కొన్ని జిల్లాల సమావేశాలు పూర్తికాగా, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాపై కూడా దృష్టి సారించాలని కార్యకర్తలు కోరుతున్నారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 స్థానాలకు గాను 12 స్థానాల్లో ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించారు. పార్లమెంట్ ఎన్నికల్లో రెండు స్థానాల్లో ఒక స్థానం కట్టబెట్టారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికలు మాత్రం అంత సులభంగా విజయం అందించే అవకాశాలు లేవని కొందరు బాహాటంగానే చెబుతున్నారు. సాధారణంగా కాంగ్రెసలో అతి స్వేచ్ఛ ఉంటుంది. ఈ కారణంతో అంతర్గత కుమ్ములాటలు కూడా ఎక్కువగానే ఉంటాయి. కానీ పార్టీ పైన ఒక ఆదేశం ఇస్తే.. అది కింది వరకు అమలైనప్పుడు మాత్రమే కేడర్‌లో భరోసా ఏర్పడుతుంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన వారిలో మెజారిటీ కొత్తవారే.

# ముస్లిం మైనార్టీ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక





**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**దుద్దెడ ముస్లిం మైనార్టీ సంఘం నూతన కార్యవర్గాన్ని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షునిగా ఎండి అక్బర్ పాషా, ఉపాధ్యక్షునిగా అబ్దుల్ నబీ, ప్రధాన కార్యదర్శిగా నూరొద్దిన్, క్యాషియర్ గా నవీద్, సలహాదారులుగా సల్మాన్, గూడ్ సాబ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ మైనార్టీల సంక్షేమం కోసం కృషి చేస్తామని, ప్రభుత్వం నుండి అందే సంక్షేమ ఫలాలను ప్రతీ ఒక్క పేద ముస్లిం కుటుంబానికీ అందేలా చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు రఫీయొద్దిన్, మొహినొద్దిన్, జబ్బార్, షాదుల్ , అక్రమ్, సల్మాన్,అజ్గర్, అస్లాం సమీర్, సోహెల్, తదితరులు పాల్గొన్నారు.

# రహీంఖాన్ పెట్ గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

### కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నిధులతో



**మన ప్రజాప్రతినిధి/మానకొండూర్ తేదీ 08 మార్చ్:**రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం రహీంఖాన్ పేట గ్రామంలో బత్తిని స్వామి ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా బత్తిని స్వామి మాట్లాడుతూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులను మంజూరు చేశారు అని చెప్పారు. మా గ్రామస్తుల తరపున బండి సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలుపుతున్నాము.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బత్తిని సాయ గౌడ్, మాజీ సర్పంచ్ బిళ్ళమీది పరుశురాం,బత్తిని నారాయణ,దామ అంజయ్య, ఏనుగుల మహేందర్,కుస నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి బిఆర్ఎస్ ఒక్కటే

### బిఆరెస్ సాయం వల్లే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు



**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్ :**మొన్న జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ, బిఆరెస్ కలిసి అంట కాగాయి అన్నారు కాంగ్రెస్ యువజన నాయకులు. శనివారం రోజు వెలికట్ట అడ్డ రోడ్డులో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు వేముల బాబు, ఉపాధ్యక్షులు మేరుగు ప్రభాస్, ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు త్రినేష్ తో కలిసి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆరెస్ పార్టీ బీజేపీ గెలుపుకు ఎందుకు సహకరించిందో అందరికి తెలుసు అన్నారు.కవిత, కేటీఆర్ ఇద్దరు ఇబ్బందుల పాలు కాకుండాఉండాలంటే బీజేపీ తో లోపాయకారి కారి ఒప్పందం ఒక్కటే మార్గం అని, అసలు ఎమ్మెల్సీ గా పోటీ చేసేందుకు కూడా మీ పార్టీ లో అర్హులు లేరా అని ప్రశ్నించారు. కళ్ళు మూసుకుని పిల్లి పాలు తాగిన చందంగా మీరూ వ్యవహారిస్తున్నారు,అని ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు అనే నిజాన్ని తెలుసుకుని మెలగాల్లాన్నారు. పదవుల కోసం బీజేపీ, బీఆర్ఎస్ సిగ్గుమాలిన రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక స్థానాలు కచ్చితంగా గెలుచుకుంటుందని ఆశభావం వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజన్ ఉన్న నాయకుడు అని, ఆయన ఆధ్వర్యంలో రాష్టం సుభిక్షంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కొండపాక మండల యూవజన నాయకులు బట్ట నరేష్, బడెకోలు నరేష్, ర్యగాళ్ల మహేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# వినాయక సాగర్ వాకర్స్ చే వితరణ



**మనప్రజాప్రతినిధి//తిరుపతి,మార్చి 8:**ఘనంగా మహిళా దినోత్సవం ప్రజా ప్రతినిధి తిరుపతి జిల్లా. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జీవకోనలోని నేతాజీ సుభాష్ చంద్రబోస్ బాలికల వసతిగృహం విద్యార్థులకు ఒక నెలకు అవసరమయ్యే నిత్యావసర సరుకులను శ్రీ వినాయక సాగర్ వాకర్స్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఉచితంగా అందజేశారు. వాకర్స్ అధ్యక్ష కార్యదర్శులు సాంబశివారెడ్డి వెంకటేశ్వర్లు కోశాధికారి కృష్ణకుమూర్తి ఆధ్వర్యంలో కార్పొరేటర్ అన్న అనిత చేతుల మీదుగా వితరణ చేశారు. స్థానిక రామకృష్ణ మిషన్ స్వామి సత్వస్థానంద మహారాజ్ అనుగ్రహ భాషను చేసి ఆశీర్వదించారు. అనంతరం మహిళలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వీరితోపాటు రామకృష్ణ సుశీలమ్మ, జానకమ్మ, శ్యామలమ్మ, హిమజ, ఆవాశియా విద్యాలయ బాలికలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ రెల్లీ మహిళా కార్మికులకు సన్మానం చేసి, చీరలు పంపిణీ చేసిన శ్రీకాళహస్తి జనసేన ఇంఛార్జి వినుత కోటా





**మనప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి:**ఈరోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా శ్రీకాళహస్తి పట్టణంలోని వారి నివాసం వద్ద శ్రీకాళహస్తి మున్సిపాలిటీ లో పనిచేస్తున్న మహిళా రెల్లీ కార్మికులకు సన్మానం చేసి,ప్రతి ఒక్కరికీ చీరలు పంపిణీ చెయ్యడం జరిగింది.మున్సిపాలిటీ కార్మికులు, పార్టీ వీర మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. వారికి అల్పాహారం అందించారు అనంతరం వినుత కోటా మాట్లాడుతూ ప్రతి రోజూ ప్రజల కోసం పని చేస్తూ, గౌరవం గుర్తింపుకు నోచుకోని మున్సిపాలిటీ రెల్లీ కార్మికులను సన్మానించి గౌరవించడం ఆనందంగా ఉందని తెలిపారు. వారి కోసం స్వయంగా షాపింగ్ చేసి చీరలు కొని ఇవ్వడం సంతోషాన్నిచ్చిందని,జనసేన పార్టీలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మహిళలకు ప్రత్యేక గుర్తింపు, గౌరవం ప్రాధాన్యత ఇస్తారని ,మహిళా రెల్లి కార్మికుల సమస్యలను తప్పక శ్రీ. పవన్ కళ్యాణ్ గారి దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన తమ కష్టాలు తీరడం లేదని, తమని గుర్తించి,గౌరవించి, సన్మానించి,తమ కోసం ప్రత్యేకంగా చీరలు కొని ఇవ్వడం సంతోషంగా ఉందని వినుత గారికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వీర మహిళలు భాగ్య లక్ష్మి, శారద, రాజ్య లక్ష్మి, లక్ష్మి, కవిత, పుష్ప,గాయత్రి, నిర్మల, నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

# రాస్ సంస్థ సేవలను అభినందించిన...







### శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల.....
### ప్రజా ప్రతినిధి శ్రీకాళహస్తి నియోజకవర్గం..

**మనప్రజాప్రతినిధి//శ్రీకాళహస్తి:**జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆర్ స్ స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా కమ్యూనిటీ భవనము మరియు స్వయం ఉపాధి శిక్షణ తరగతి భావనము ను ప్రారంభించిన శ్రీ కాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి బొజ్జల సుధీర్ రెడ్డి సన్మానించి ఆహ్వానం పలికిన రాస్ సంస్థ సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ రాస్ ఆధ్వర్యంలో జరుగుతున్న అనేక కార్యక్రమాలను చూసి చాలా సంతోషంగా ఉందని, నిరుపేద మహిళలకు స్వయం ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్న రాస్ కు ప్రత్యేకంగా ధన్య వాదాలు తెలిపారు మహిళా దినోత్సవం సందర్భంగా నన్ను ఆహ్వానించిన రాస్ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతూ మరియు మహిళలందరికీ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి.

# రాజకీయాలొద్దు.. రైతులకు నీళ్లివ్వండి

### ఎండిన పంటలను పరిశీలించిన మాజీమంత్రి మనవడు నిమ్మ నిఖిల్ రెడ్డి





**మనప్రజాప్రతినిధి//కాళేశ్వరం:** తపస్ పల్లి రిజర్వాయ ర్లలోకి నీటిని విడుదల చేసి రైతంగాన్ని ఆదుకోవాలని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి నిమ్మ రాజారెడ్డి మనవడు నిమ్మ నిఖిల్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వనికి విజ్ఞప్తి చేశారు.నిఖిల్ రెడ్డి శనివారం మండలంలోని ఆకునూరు గ్రామంలో ఎండిన వరి పొలాలను రైతులతో కలిసి పొలాల వద్దకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకొని ఓదార్చారు. ఈ సందర్భంగా నిఖిల్ రెడ్డి మాట్లాడుతూ.. పంటలను నమ్ముకున్న రైతుకు కన్నీరే మిగులుతున్నాయని పంట పొలాలకు నీరు లేక ఎండుతున్నయని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లందకా రైతులు గోస పడుతున్నాప్పటికి నాయకులు పట్టించుకోరా అని ప్రశ్నించారు. రాజకీయాలొద్దు.. రైతులకు నీళ్లివ్వండి' అని నిఖిల్ రెడ్డి కోరారు. ఎనాడు ఇలాంటి కష్టాలు చూడలేదని పేర్కొన్నారు.ఎక్కడికి వెళ్లినా పంటలు ఎండిపోయి మూడు నెలల్లోనే రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పంటలు ఎండుతుంటే పశువులను మేపుతున్నా నాయకులకు ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ధ్వజమెత్తారు. కరువును ఎదుర్కొనేందుకే కాళేశ్వరం కట్టారు ఇలాంటి కరువును ఎదుర్కొనేందుకే కాళేశ్వరం ప్రాజెక్టుకు రూపకల్పన చేసారని నిఖిల్ రెడ్డి తెలిపారు. ఇంత మంచి ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని తెలిపారు. ఇప్పటికైనా రైతులు, ప్రజలు పడుతున్న ఇబ్బందుల గురించి ఆలోచన చేయాలనీ సూచించారు. లేదంటే ముందు ముందు సాగు, తాగునీటికి కూడా ప్రజలు ఇబ్బందిపడాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా రైతుల గోడు పట్టించుకుని తపస్ పల్లి రిజర్వాయర్లలోకి నీటిని విడుదల చేసి రైతంగాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని నిఖిల్ రెడ్డి వేడుకున్నారు.

# అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే మట్టా



**వేంసూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 08:**శనివారం ఖమ్మంజిల్లా వేంసూరు మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో 262,50 లక్షల సి.ఆర్.ఆర్.(ఎస్.సి.పి) నిధులతో అంతర్గత సీసీ రోడ్లు మరియు డ్రైన్లు లకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ శంకుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో:- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్పారెడ్డి,వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, ఎంపీడీఓ,పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజినీర్, పంచాయతీ కార్యదర్శి,వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు,గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

## మాజీ డిప్యూటీ మేయర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

రెడ్డి శెట్టి నాగరాణి





**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా నాగరాణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు మోహన్ రావు కాలనీలో మాజీ డిప్యూటీ మేయర్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మేయర్ దంతగోని శాంతి కోటేష్ గౌడ్ పాల్గొని మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి నాగరాణి శ్రీనివాస్ గుప్తా స్థానిక మహిళలతో కలిసి ఘనంగా సంబరాలు చేసుకుంటూ కేక్ కట్ చేసి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 8వ డివిజన్ మహిళలు రాధిక, రంజిత, భారతి, మౌనిక, వసంత, హారిక, రాణి, బాలమణి, పద్మ, ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## మామ కోడలు మృతి





**మన ప్రజా ప్రతి నిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 8:**ఒకే ఇంటికి చెందిన మామ కోడలు ఒక రోజు వ్యవధిలో మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని మక్కరాజుపేట గ్రామానికి చెందిన ఆరేళ్ల సుమలత (35)ఇంట్లో జరిగిన సంసార విషయంలో గొడవ కారణంగా పురుగుల మందు తాగగా వారిని అంబులెన్స్ లో గజ్వేల్ ఆసుపత్రికి తరలించారు. ఈ క్రమంలో సుమలతను తరలిస్తుండగా దౌల్తాబాద్ మండలంలోని మాచినపల్లి శివారులో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ మామ ఆరేళ్ల పోశయ్య (65) ఆర్ వి యం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. మామ పోచయ్య మృతి వార్త తెలుసుకున్న కోడలు సుమలత హతాశురాలై అపస్మారకస్థితి చేరుకోగా ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ఆరేళ్ల పోచయ్య దౌల్తాబాద్ మండల పరిధిలో జరిగిన ప్రమాదంలో గాయపడి మృతి చెందగా సుమలత తూప్రాన్ మండలం ఘనపూర్ లో అస్వస్థత గురికాగా తూప్రాన్ ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో హైదరాబాద్ కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. మక్కరాజుపేట గ్రామానికి చెందిన మామ కోడలు ఒకే రోజు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు చోటుచేసుకున్నాయి. మృతి చెందిన సుమలతకు కొడుకు, కూతురు ఉన్నారు.

## ముస్లిం, క్రిస్టియన్ మందిరాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే మట్టా దంపతులు!





**సత్తుపల్లి,రూరల్ మార్చి 08, మన ప్రజాప్రతినిధి న్యూస్:-** శనివారం సత్తుపల్లి మండల పరిధిలోని కొత్త కొమ్మేపల్లి ఆర్ అండ్ ఆర్ సెంటర్ కాలనీ నందు సింగరేణి సౌజన్యంతో మసీదు మరియు ప్రార్ధన మందిరంకు శంకుస్థాపన చేసిన సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేమట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా డాక్టర్ విజయ్ కుమార్ లు. మట్టా దంపతులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో:- సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,సింగరేణి అధికారులు, సింగరేణి యూనియన్ నాయుకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఆధునిక మహిళలు ముందు తరాలకు ఆదర్శంగా ఉండాలి



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :**తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించటం జరిగింది ఈ కార్యక్రమానికి జి ఉషశ్రీ అధ్యక్షులు పి సుధారాణి కార్యదర్శి సభను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ ఏలూరి శ్రీనివాసరావు టీజీవో రాష్ట్ర అధ్యక్షులు కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహిళలు నేడు అన్ని రంగాలలో రాణిస్తున్నారని సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఉద్యోగ సంఘాలలో కూడా మహిళలు పాల్గొంటున్నారని గెజిటెడ్ విభాగంలో మహిళ విభాగం ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేసినందుకు మహిళా విభాగ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా అనేక క్రీడ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళా పాల్గొని ఉత్సాహంగా ఆటలు ఆడినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పి శ్రీజ అడిషనల్ కలెక్టర్ ఖమ్మం జిల్లా పాల్గొన్నారు మహిళా మణులలో ఉత్తేజం నింపారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డాక్టర్ పి శ్రీజ మాట్లాడుతూ మహిళా గెజిటెడ్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు ఖమ్మం జిల్లా పరిపాలన నిర్వహణలో మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉందని రాష్ట్రంలోని అతిపెద్ద జిల్లాలోని రెండవ జిల్లాగా ఖమ్మం జిల్లా మహిళలు పరిపాలనలో తమదైన పాత్రతో ముందుకు పోతున్నారని అభినందించారు వారు నిరంతరం కుటుంబ బాధ్యతలు నిర్వహిస్తూ కూడా ఉద్యోగ బాధ్యతలలో కూడా ముందున్నారని రాబోయే తరాలకు మహిళా అధికారులు మార్గదర్శకులుగా ఉండి వారిని ముందుకు నడిపించాలని రాబోయే తరానికి నేటి మహిళలు ఆదర్శంగా ఉండాలని అన్ని రంగాలలో కూడా ముందుకు వెళ్తున్నారని మహిళలు వెనకడుగు వేయవద్దని తమ పని చేస్తున్న కార్యాలయాలలో కూడా ఎదుటివారికి ఆదర్శంగా ఉండాలని సూచించారు నేటి మహిళ యువత చాలా చిన్న వయసులోనే ఉద్యోగాలు సాధిస్తున్నారని వారిని అభినందించారు ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించని మహిళా గెజిటెడ్ అధికారులకు కలెక్టర్ అభినందించారు 22 విభాగాలలో నిర్వహించిన క్రీడలు



సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులను విజేతలకు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ కార్యదర్శి మోదుగు వేలాద్రి ట్రెజరర్ శేషు ప్రసాద్ హౌస్ బిల్లింగ్ సొసైటీ జిల్లా కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ జిల్లా ట్రెజరర్ రమేష్ జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ మహిళా కార్యదర్శి పి సుధారాణి జిల్లా కార్యవర్గ సభ్యులు డాక్టర్ బాబు రత్నాకర్, జి రమేష్, వెటర్నరీ వెటర్నరీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు మన్యం రమేష్ బాబు జిల్లా బాధ్యులు డాక్టర్ హరీష్, శ్రీనివాస రావు కిషోర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు వెంకట పుల్లయ్య , కార్యదర్శి మహేష్ ప్రసాద్ అధ్యక్షులు సునీల్ రెడ్డి , కార్యదర్శి పుల్లయ్య యూటీఎఫ్ రంజాన్ దేవరకొండ సైదులు , ఎస్ టి ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ కొణిదెన శ్రీనివాస్ కార్యదర్శి ,పి ఆర్ టి యు అధ్యక్షులు వై వెంకటేశ్వర్లు, కనపర్తి వెంకటేశ్వర్లు, సతీష్ రెడ్డి వీరస్వామి , జహీరుద్దీన్, డాక్టర్ సైదులు, డాక్టర్ రాజశేఖర్ గౌడ్, మహమ్మద్ గౌస్, మోహన్, కృష్ణార్జున రావు,బాలాజీ,జిల్లా కార్యవర్గ సభ్యులు కృష్ణశ్రీ,అరుణకుమారి,వై మంజుల,నాగేంద్ర కుమారి,శారద, డాక్టర్ సుజాత, హిమ సమీరా, ప్రమీల,వాసవి రాణి, రాజ్యలక్ష్మి,శైలజ,లావణ్య,లలిత,అరుణ,రమాదేవి,విజయ్ కుమారి షాహినా బేగం, నాగమణి, తదితరులు పాల్గొన్నారు నాలుగో తరగతి ఉద్యోగ సంఘ అధ్యక్షులు కాంపాటి వెంకట రమణ డ్రైవర్ సంఘం జిల్లా అధ్యక్షులు కే వెంకటేశ్వర్లు నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు కోడి లింగయ్య టీఎన్జీవో నాయకులు తాళ్లూరి శ్రీకాంత్ వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓఆధ్వర్యంలో కళాబృందం వారిచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది

## ఉత్సాహంగా పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా :**పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో శనివారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్కూల్ చైర్ పర్సన్ నిష్టా శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు 10 వ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అకాంక్షించారు. అనంతరం విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

**ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను స్కూల్ చైర్ పర్సన్ నిష్టా శర్మ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు ఉన్నత చదువులు చదివి,అన్ని రంగాల్లో రాణించాలని ఆమె అన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.







## వ్యవసాయ మార్కెట్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు చైర్మన్

**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక :**శుక్రవారంఅంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ గారు మండల కేంద్రం ఉన్న మహిళలందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ వ్యవసాయ మార్కెట్లో పనిచేస్తున్న మహిళలందరికీ శాలువాలతో సత్కరించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వారు మాట్లాడుతూ సాధికారత, లింగ సమానత్వం సాధించే దిశగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలన్నింటిలోనూ మహిళలకే ప్రథమ ప్రాధాన్యతనిస్తోందని గుర్తుచేశారు. సృష్టికి మూలం, జగతికి ఆధారం, అలుపెరగని శ్రమతత్వంతో పనిచేస్తున్న నారీశక్తికి చైర్మన్ గారు ప్రత్యేక వందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ నాయక్, పట్టణ అధ్యక్షులు పేరాల వీరేష్,PACS సొసైటీ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్,మార్కెట్ డైరెక్టర్ రాపాక



సోమేష్,మమ్మద్ ఆఫీస్, దొడ్డ రమేష్, ఆంగోతు రాములు నాయక్,గదరబోయినఉప్పలయ్య,రవి,ఎల్సోజు నవీన్, సోమయ్య, యస్టీ సెల్ అధ్యక్షులు ప్రేమ్ ప్రసాద్, రాజు, సుధాకర్ నాయక్, సైద,బీమా హమాలీలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళల దినోత్సవం వేడుకలు



**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ ఉప్పల్ :**హాబ్సీగూడ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎస్ వి ఎం గ్రాండ్ రామంతపూర్ లో జరిగిన మహిళా దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా దినోత్సవం సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మహిళ సోదరీమణులు అందరికి శుభాకాంక్షలు తెలిపారు. స్త్రీలు అన్ని రంగాల్లో రాణించాలని, విద్యార్థినులు ఇష్టంతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చాలా గొప్ప పనిచేశారని, భారత రాజ్యాంగంలో మహిళలకు సమాన హక్కులు కల్పించారని అన్నారు. మహిళలందరూ పురుషులతో పోటీ పడుతూ అన్నిరంగాలలో ముందుకు సాగాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి రాగిడి లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసుల ప్రభాకర్ రెడ్డి , మాజీ డివిజన్ అధ్యక్షులు డిఆర్ చారి , మాజీ ప్రధాన కార్యదర్శి సోమిరెడ్డి , లక్ష్మి నారాయణ, కైలాష్ పాతి గౌడ్, యాదయ్య, మహిళ సోదరీమణులు సరిత గౌడ్ , మాజీ అధ్యక్షురాలు యాదమ్మ, రజిత రెడ్డి, కల్పన రెడ్డి ,లక్ష్మి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే మట్టా

**వేంసూరు,మార్చి,08, మన ప్రజాప్రతినిధి న్యూస్:-**శనివారం ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని కందుకూరు గ్రామంలో 262,50లక్షల సి.ఆర్.ఆర్.(ఎస్.సి.పి) నిధులతో అంతర్గత సీసీ రోడ్లు మరియు డ్రైన్లు లకు సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ శంకుస్థాపనలు చేశారు.ఈ కార్యక్రమంలో:- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్పారెడ్డి,వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, ఎంపీడీఓ,పంచాయతీ రాజ్ అసిస్టెంట్




ఇంజినీర్, పంచాయతీ కార్యదర్శి,వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ



కమిటీ సభ్యులు,గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**మాజీ కార్పొరేటర్ శారద మనోధర్ రెడ్డి**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ జవహర్ నగర్ :** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సంతోష్ నగర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు 9వ డివిజన్ మాజీ కార్పొరేటర్ శారద మనోధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శారదా మనోధర్ రెడ్డి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహిళలు అన్ని రంగాల్లో ముందుంటూ ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు స్థానిక మహిళలతో కలిసి ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు మహిళ నాయకులుపాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నేతను పరామర్శించిన మట్టా దయానంద్!



**వేంసూరు,మార్చి 08,మన ప్రజాప్రతినిధి న్యూస్:-** ఇటీవల ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ కు గురైన వేంసూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగపోగు కేశవరావు ను శనివారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయ్ కుమార్ లింగపాలెం గ్రామంలో సింగపోగు గృహం వద్ద పరామర్శించారు.ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పలు ఆరోగ్య సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో:- లింగపాలెం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్ర సత్యం, గన్నేని సురేష్,ఎర్ర వెంకటేశ్వర రావు, రాయల వెంకటేశ్వరావు,రావూరి చంటి, సాదు వెంకటేశ్వరరావు,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మేపల్లి మసీదుకు శంఖుస్థాపన చేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే దంపతులు

**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 08:**ఖమ్మం జిల్లా ది.08-03-25(శనివారం)-సత్తుపల్లి మండలం-కొత్త కొమ్మేపల్లి ఆర్ అండ్ ఆర్ సెంటర్ కాలనీ నందు సింగరేణి సౌజన్యంతో మసీదు కు శంకుస్థాపన చేసారు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా డాక్టర్ విజయ్ కుమార్ ..ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,సింగరేణి అధికారులు, సింగరేణి యూనియన్ నాయుకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.





# తల చెడిన రాత బరువ తలకెత్తిన తట్ట


**మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట్ భూంపల్లి:**తల చెడిన రాత బరువ తలకెత్తిన తట్ట బరువా అంటే తప్పు ఒప్పుల తడబాటు కంటే.
తడిసిన కన్నుల బాధలే బరువు అన్నది
ఇటుక మీద ఇటుక పేర్చి ఇల్లు కట్టడం కష్టమా....!
బిందె మీద బిందె పెట్టి గోడతడపడం కష్టమా అంటే...!
మోకాళ్ళ దాకా చీరను, మోటు హస్యాల దాక పైటను, చెదరనివ్వకుండా కాయడమే ...!మహా కష్టమవుతుంది అంటుంది ..!!
పరువు మర్యాదలను పవిత్రంగా మోస్తున్న, కడుపులో దాచిన పేగులకు, కండల్లో దాచుకున్న కన్నీళ్ళకు, కనీస భద్రత లేకుండా పోతుంది.
ప్రాణం అంటే ఎక్కడైనా తీయొచ్చుట చెల్లెమ్మా...!
మానమంటే ఎక్కడైనా కొలతే నట చెల్లెమ్మ...!!
దూరమానం,ద్రవ్యమానం, తులామానం, అనుమానం..!
ఆలి తనపు కొలమానం, అనుమానమేనటే ....రామచంద్ర
కాళ్లు జాడిస్తే చిరిగే కన్నెపొర ,నేడు ఆడదానికి కన్యాత్వపు ప్రమాణమట ఇదెక్కడి గోస చెల్లెమ్మ..!
అనురాగ బంధాలన్నీ ,అనుమానపు బంధమైన చోట నటించేందుకు కనీసం నవ్వేలా వస్తుంది .. చెల్లెమ్మా..!!
ప్రేమ, అనుభవాలు, అన్నింటిని అనుమానభూతాలు మింగితే ,కడుపున పేగుల్లో చిక్కుకున్న అనుమానం అనే కత్తులు దాగి




ఉన్నప్పుడు,ప్రాణం పై తీపి సైతం చేదెక్కింది చెల్లెమ్మ...!!
పసి పువ్వులాంటి మన తనువుల పైన, అపరాధ పరిశోధనలు జరుగుతుంటే ,నెమలి పించాలై ,విప్పి ఆడాల్సిన నరాలు ,
వేడి ,కొలిమిలో కనుక మండుతున్నాయి...!!
నిమిషానికో నిప్పు గుటుక ,మింగుదామా ,నీదంటూ ఓ నింగి తునక పట్టుకుందామా ,తెగువతో ఏ ఒడ్డో తేల్చేద్దాం,
లాభనష్టాల, లౌక్యంతో ,లక్ష్మణ రేఖలు చెరిపేద్దాం...!!
అయినా....!!అంగీలు మార్చుకున్నంత సులభంగా
అంగాలను మార్చుకోలేము కదా ..!
ఇకనుంచైనా...!!తరతరాల యోధుల కథలతో పాటు..!
తమను ,తాము, కాపాడుకోవడం కూడా నేర్పిద్దాం..!!
రాణి మల్లమ్మ కథలు కాకుండా...!
సమ్మక్క సారక్కలా వీరోచితాన్ని నేర్పుధాం..!!
కప్పను కభలించే పాముల గురించి కాదు...!
కనుపాపల్ని కాటేసే రెప్పల విపరీతాన్ని నేర్పిద్దాం..!!
ఇకనుంచి పసిపాపలు కూడా కాటేసే కథలు రాద్దాం
అప్పుడే ఒప్పుల కుప్పా వారికి ఎదిరించే వయసొచ్చిందంటూ ఈ సమాజం పాడుకుంటుంది (అంతర్జతీయ మహిళా దినోత్సవం సంధ్భంగా)(మహిళా దినోత్సవ శభాకాంక్షలు)
రచన:-యాది,

# వైభవంగా స్వర్ణ రథోత్సవం







**శ్రీశైలం మార్చి 8( మనప్రజాప్రతినిధి ):**ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని (08.03.2025) శ్రీస్వామిఅమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించబడింది.కాగా ఆరుద్రోత్సవంలో భాగంగా వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించబడింది.ఈ స్వర్ణరథోత్సవంలో ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణాని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామి అమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి.అనంతరం ఉదయం గం.7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నంది మండపం వరకు ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి అదేవిధంగా రథోత్సవంలో నామసంకీర్తన (భజన),గిరిజన చెంచు నృత్యాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది ఈనాటి స్వర్ణరథోత్సవంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రీయం. శ్రీనివాసరావు, అర్చకస్వాములు, వేదపండితులు,పలువిభాగాల అధికారులు,పర్యవేక్షకులు,తదితర సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు.

# దేవాలయం చైర్మన్ గా ఒగ్గు ప్రమాణ స్వీకారం!

**సత్కరించిన ఎమ్మెల్యే మట్టా దంపతులు**



**వేంసూరు మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 08 :**శనివారం ఖమ్మంజిల్లా వేంసూరు మండలం పరిధిలోని కందుకూరు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గా ఒగ్గు సత్యనారాయణ రెడ్డి( భారతీయుడు) మరియు డైరెక్టర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది.అట్టి మహెూత్సవంలో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ లు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొర్ల వెంకటప్పారెడ్డి,వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి,వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బోనాల గ్రామం లో సి సి రోడ్డు పనులు ప్రారంభం



**మన ప్రజా ప్రతినిది తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 08:**మెదక్ జిల్లా చేగుంట మండలం బోనాల కొండాపూర్ గ్రామం లో దుబ్బాక నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక చొరవతో వారి ఆదేశాల మేరకు " 15 లక్షల నిధులతో" సీసీ రోడ్ పనినీ ప్రారంభించిన చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ఈ కార్యక్రమం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బెగరి రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రంగమ్మ గారి గోపాల్ రెడ్డి, గ్రామ తాజా మాజీ ఉపసర్పంచ్ తోట రమేష్ గుప్త,శ్రీకాంత్ రెడ్డి, సీసీ రోడ్ కాంట్రాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మహిపాల్,నర్సింలు ,ప్రభాకర్,బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.


# కిష్టారం లో మహిళా దినోత్సవం





**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ మార్చ్ 08:** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) సత్తుపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా" సెమినార్" కిష్టారం గ్రామంలో జరిగింది.మాచర్ల భారతి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.మహిళలు స్వాతంత్ర్యం వచ్చి డెబ్బైఐదు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటికీ సమాజంలో వివక్ష ఎదుర్కొంటున్నారని, మహిళలు మరింత చైతన్య వంతం కావాలని కోరారు ఈ కార్యక్రమంలో జాజిరి శ్రీనివాస్ పాల్గొన్నారు

# చేగుంట టింబర్ సామిల్ మిషన్ లో భారీ అగ్నిప్రమాదం 20 లక్షల ఆస్తి నష్టం







**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట మార్చ్ 8:**చేగుంట పట్టణ కేంద్రం లో గల టింబర్ (కట్టే కొత మిషన్ )సామిల్ మిషన్ లో శుక్రవారం రాత్రి ప్రమాదవశాత్తు భారీ అగ్నిప్రమాదం జరిగింది, టింబర్ లో ఉన్నటువంటి కోత యంత్రాలు, రేకుల షెడ్డు, కట్టే కోయడానికి తెచ్చిన మొద్దులు, కట్టెలు, పూర్తిగా ఖాళీ బూడిద అయ్యాయి, వీటి విలువ సుమారు 20 లక్షల ఉంటుందని టింబర్ మెషిన్ యజమాని గోవింద్ పటేల్ తెలిపారు, రాత్రి స్థానికులు రామయంపేట్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వగా వారు వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు, ప్రమాదానికి గల కారణాలు పూర్తిగా తెలియరాలేదు